క్లుప్తంగా

సూర్యక్షేత్రం సందర్శన



వెంకటరమణారెడ్డి దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న జనార్దనస్వామి

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణ స్వామి ద్వాదశ క్షేత్రాన్ని సోమవారం నల్లగొండ జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది వెంకటరమణారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సూర్యక్షేత్రంలో వెంకటరమణారెడ్డి దంపతులను క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు జనార్దనస్వామి సన్మానించి స్వామి చిత్రపటాన్ని బహూకరించారు. క్షేత్ర విశిష్టతను తెలియజేశారు. గ కార్య క్రమంలో గణపురం నరేష్, ఇంద్రారెడ్డి, అర్చకులు రామశర్మ, వేణు గోపాలశర్మ పాల్గొన్నారు.

అన్నాచెల్లికి ప్రభుత్వ ఉద్యోగాలు



కుమార్తె, కుమారుడికి స్వీట్లు తినిపిస్తున్న తల్లిదండ్రులు విజయ్‌కుమార్, రేణుక ఎల్లమ్మ

సూర్యాపేటటౌన్ : అన్నా, చెల్లి ఒకే సారి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులతో పాటు బంధువులను ఆనందోత్సవాల్లో ముంచారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సమ్మెట విజయ్‌కుమార్ రేణుక ఎల్లమ్మలకు కుమారుడు రాహుల్‌గౌడ్, కుమార్తె ఐశ్వర్య ఉన్నారు. తండ్రి ఉన్న కొద్దిపాటి వ్యవసాయం చేస్తూ పాన్‌షాప్ నడుపుతున్నాడు. బీటెక్ పూర్తి చేసిన ఇతడి కుమారుడు రాహుల్ గౌడ్ ఇటీవల నిర్వహించిన టీజీపీఎస్సీలో పంచాయతీ రాజ్‌లో ఏఈఈ ఉద్యోగం సాధించాడు. కుమార్తె ఐశ్వర్య కూడా బీటెక్ పూర్తి చేసి టీజీపీఎస్సీలో పబ్లిక్ హెల్త్‌లో ఏఈఈ ఉద్యోగం పొందింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి వారికి స్వీట్ తినిపించారు.

తొలి ప్రయత్నంలోనే..



శ్రావణి

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల గ్రామానికి చెందిన రాచమల్ల శ్రీనివాస్, లక్ష్మీ దంపతుల కుమార్తె శ్రావణి తొలి ప్రయత్నంలోనే ఇరిగేషన్ డిపార్ట్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించింది. గ్రామస్తులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.


నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్: మండల పరిధిలోని దిర్శనపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరాలో జరిగే అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎల్. శ్రీనివాసరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలోని 132కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలోని దిర్శనపల్లి, ఎర్రపహాడ్, మిర్యాల, అల్లునూరు, లింగంపల్లి, బిక్కుమళ్ల, మాచనపల్లి, చిన నెమిల గ్రామాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాల నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.

సీనియర్ జర్నలిస్టు మృతి

ఆత్మకూర్(ఎస్) : సీనియర్ జర్నలిస్టు బోయిళ్ల చంద్రశేఖర్ (48) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతిచెందాడు. చంద్రశేఖర్ స్వగ్రామమైన నూతనకల్లులో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. చంద్రశేఖర్ మృతికి పలువురు సంతాపం తెలిపారు. నెమ్మికల్లు దండు మైసమ్మ ఆలయ ఈఓ కుశలయ్య, ఆత్మకూరు ఎస్సై సైదులు, నూతనకల్ ఎస్ఐ మహేందర్ నాథ్, నాగం సుధాకర్ రెడ్డి, వల్లమల్ల జయాకర్,న్యూ డెమోక్రసీ నాయకులు గంట నాగయ్య తదితరులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

అనసూర్యమ్మకు నివాళి



నివాళులర్పిస్తున్న వెంకటేశ్వరరావు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కోడూరుకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు చెంచల శ్రీనివాస్ తల్లి అనసూర్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు సోమవారం అనసూర్యమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, హబీద్, మీలా కిష్టయ్య, బిక్కి రమేష్‌గౌడ్, చెంచల రుక్మయ్య, భిక్షంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

- మరమ్మతులకు నోచని గ్రామీణ రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



అధ్వానంగా ఉన్న చీదెళ్ల నుంచి చెట్లముకుందాపురం గ్రామానికి వెళ్లే రహదారి



గుంతలమయంగా మారిన చీదెళ్ల-తంగెళ్లగూడెం రోడ్డు

పెన్‌పహాడ్: మండలంలోని వివిధ గ్రామాలకు ఉన్న ప్రధాన రహదారులు మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు, మురుగునీరు నిలిచిపోవడంతో పాటు రోడ్లకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగాయి. మండలంలోని చీదెళ్ల-చెట్లముకుందాపురం, చీదెళ్ల నుంచి తంగెళ్లగూడెం, మాచారం నుంచి పొట్లపహాడ్, దూపహాడ్ నుంచి చెట్లముకుందాపురం రహదారిలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పాడ్డాయి. వాహనదారులు అదుపు తప్పి గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలోని పొట్లపహాడ్, అనాజిపురం, దోసపహాడ్ గ్రామాల రహదారిపై రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో రోడ్డుపై వాహనదారులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. చీదెళ్ళ నుంచి చెట్లముకుందాపురం, తంగెళ్లగూడెం గ్రామాల వరకు ఉన్న రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని వివిధ గ్రామాల రహదారులు మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి

చీదెళ్ల నుంచి చెట్లముకుందాపురం గ్రామానికి వెళ్లే రహదారిపై పెద్ద గుంతలు ఉండడంతో ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నాం. దీంతో పాటు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరగడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు.

– సంతోష్, చీదెళ్ల

ప్రమాదాల బారిన పడుతున్నాం

చీదెళ్ల నుంచి తంగెళ్లగూడె గ్రామం మీదుగా మునగాల మండలానికి వెళ్లే రహదారిపై గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ఈ రహదారిపై వివిధ గ్రామాల వాహనదారులతో పాటు రైతులు తమ రాకపోకలు సాగిస్తారు. రోడ్డుకు మరమ్మతులు చేయాలి.

– శ్రీనివాస్, చీదెళ్ల

మరమ్మతులు చేయిస్తాం

మండలంలోని వివిధ గ్రామాల రహదారులు గుంతలు ఏర్పడి అస్తవ్యస్తంగా ఉండడంతో పంచాయతీ రాజ్ ఏఈ దృష్టికి తీసుకెళ్లాం .రోడ్లను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తారు. నిధులు మంజూరైన వెంటనే ఆయా రోడ్లకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

– వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సామేలు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు సైదుల పెద్ద రాములుకు రూ.60వేలు, రాజాలుకు రూ.45వేలు, లాలుకు రూ.34వేలు, జగదీష్‌రెడ్డికి రూ.60వేలు, వెంకటయ్యకు రూ.60వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్, అధ్యక్ష, ఉపాధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, గుయ్యాని బాబు, లింగరాజు, రవీందర్‌రెడ్డి, ఖాజ, సందీప్, అనిల్, రమేష్ పాల్గొన్నారు.

పేదలను ఆదుకుంటాం

నూతనకల్: అనారోగ్యానికి గురైన పేదలను ఆదుకుంటామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 11మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 4లక్షల 65వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగం సుధాకర్‌రెడ్డి, జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, దరిపెల్లి వీరన్న, రామచంద్రు గపాల్గొన్నారు.

త్వరలో జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తాం

తిరుమలగిరి : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. జూనియర్ కళాశాల కోసం సోమవారం స్థానిక బీసీ హాస్టల్‌ను పరిశీలించారు. .కార్యక్రమంలో డీఐఈవో కృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, వై.నరేష్, వీరేష్ పాల్గొన్నారు.

హిందీ భాషపై పట్టు సాధించాలి

పెన్‌పహాడ్: విద్యార్థులకు హిందీ భాషపై పట్టు సాధించాలని కాంప్లెక్స్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు కృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్యాపేట, పెన్‌పహాడ్ మండలాల టీచర్స్ హిందీ భాషా కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు హిందీ భాషలో చదవడం, రాయడం వాక్య నిర్మాణాలు చేయడంలో ఉన్నతులుగా నిలపాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్పీ ఆనందభాస్కర్, ఆర్పీలు సత్యనారాయణ, ఆసియాభేగం పాల్గొన్నారు.

'బోడెపూడి' ఆశయ సాధనకు కృషి చేయాలి



వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రంగారెడ్డి, తదితరులు

సూర్యాపేట : సీపీఎం సీనియర్ నాయకుడు, ఖమ్మం జిల్లా మధిర మాజీ ఎమ్మెల్యే బోడెపూడి వెంకటేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మధిర మాజీ ఎమ్మెల్యే బోడెపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర ఎమ్మెల్యేగా, సీపీఎం పార్టీ శాసనసభ పక్ష నాయకుడిగా పనిచేసి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై అనేకసార్లు వాణిని వినిపించారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, నగారపు పాండు, పల్లె వెంకట్ రెడ్డి, శేఖర్, శ్రీకాంత్, నరసింహారావు, శంకర్ రెడ్డి, వెంకటరెడ్డి, సత్యనారాయణ, సాయికుమార్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం



తల్లిపాల వారోత్సవంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

అర్వపల్లి: తల్లిపాలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తిమ్మాపురం పల్లె దవాఖాన ఎంఎల్‌హెచ్‌పీ జి.వాణి చెప్పారు. మండల పరిధిలోని అడివెంల గ్రామ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరమని చెప్పారు. ఈపాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎ వై. దుర్గమ్మ, అంగన్‌వాడీ టీచర్లు శత కోటి సరోజ, కళమ్మ, ఆశ కార్యకర్తలు టి.స్రవంతి, ఎ. పుష్ప తదితరులుపాల్గొన్నారు.

గ్రామీణ స్థితిగతులపై అధ్యయనం



గ్రామ పటం ద్వారా విశ్లేషణ చేస్తున్న విద్యార్థులు

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని ఆంధ్రా లయోలా కాలేజీకి చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పీఆర్ఏ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కేవీకే ప్రోగ్రాం అసిస్టెంట్ ఇంచార్జ్ ఆకుల నరేష్ తెలిపారు. సోమవారం నెమ్మికల్ గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వై రమణ, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ బి. రాజేష్, ఏఈఓ శివ, ఆశా కార్యకర్తలు, రైతులు మహేష్, సైదులు, చక్కరయ్య, రవి, సుదర్శన్, మల్లయ్య, నాగరాజు వ్యవసాయ విద్యార్థులు చేతన్, వాసు, శాహుల్, సంజయ్, సాయిరాజ్, నజీర్ తదితరులు ఉన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జనార్దన్

అర్వపల్లి: పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి దేవరశెట్టి జనార్దన్ కోరారు. సోమవారం అర్వపల్లి మండం తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన నాలుగు మండలాల తెలుగు ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశానికి హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మారుతున్న పరిస్థితులకనుగుణంగా ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా కొత్తపోకడలు తెలుసుకొని విద్యార్థులకు మెరుగైన బోధన చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల నోడల్ అధికారి కుంభం ప్రభాకర్, రిసోర్స్ పర్సన్‌లు జి.రవీందర్, అవిలేను పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇప్పించాలి

భానుపురి : ఉద్యమకారులకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సర్వేనెంబర్ 126లో ఉన్న ప్రభుత్వ భూమిలో 250 గజాల చొప్పున ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ డేలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక సూర్యాపేట కో కన్వీనర్ చలమల నరసింహ, నాయకులు కందుల రమేష్, మామిడి శెట్టి అంజయ్య, మీరు అక్బర్, కటోజు గోపి, దొండ శ్రీను, సికిందర్, బాబా, లింగరాజు, భారీ ఖాన్ శంకర్, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

థర్డ్ డిగ్రీ ప్రయోగం దారుణం

తుంగతుర్తి: దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగం దారుణమని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు తడకమళ్ల రవికుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ షాద్‌నగర్ పట్టణం అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత, భీమయ్యల కుమారుడు జగదీష్‌ను దొంగతనం ఆరోపణ కేసులో అరెస్ట్ చేశారని తెలిపారు. అతడిని తల్లిని కూడా పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి బట్టలు విప్పి థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురి చేయడం హేయమైన చర్య అని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు బొంగురు మల్లేష్, బొజ్జ సాయి కిరణ్, బొంగురు మధు, తడకమళ్ల మల్లికార్జున్, తడకమళ్ల మధు, గడ్డం నితిన్, కొండా మధు, బొంకూరి ప్రసాద్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయదారుల బైండోవర్

మద్దిరాల : మద్యం విక్రయ దారులను ఎక్సైజ్ సీఐ రజిత ఆదేశాల మేరకు సోమవారం తహసీల్దార్ అమిన్ సింగ్ వద్ద బైండోవర్ చేశారు. కుక్కడం గ్రామానికి చెందిన ఎల్లమ్మ, లాక్య తండాకు చెందిన రాజమ్మలు మద్యం విక్రయిస్తుండడంతో వారిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచినట్లు ఎక్సైజ్ కానిస్టేబుల్ ఇబ్రహీం తెలిపారు.

బస్ డిపో నిర్మించాలని వినతి

తిరుమలగిరి : తిరుమలగిరిలో బస్ డిపో నిర్మించాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్‌కు సోమవారం అఖిలపక్షం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కడెం లింగయ్య, హన్మంతు, సంకెపల్లి సత్యనారాయణరెడ్డి, ఎం.వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సమ భావన సంఘం లెక్కలు ఆడిట్ చేయాలి

భానుపురి : మహిళా పొదుపు సమభావన సంఘం లెక్కలపై అడిట్ చేయాలని కోరుతూ పెన్ పహాడ్ మండలం ధర్మపురం గ్రామానికి చెందిన మహిళ పొదుపు సమభవన సంఘం సభ్యులు సోమవారం కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పద్మ, సుజాత, ఈశ్వరమ్మ, దుర్గ భవాని పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బూర వెంకటేశ్వర్లు

భానుపురి : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సూర్యాపేటకు చెందిన బూర వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం సూర్యాపేటలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు.

స్వచ్ఛదనం పచ్చదనంతో 'పేట'ను పరిశుభ్రం చేయాలి



సూర్యాపేట : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ



తుంగతుర్తిలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

సూర్యాపేట : స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంతో సూర్యాపేట పట్టణాన్ని పరిశుభ్రం చేయాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె ప్రారంభించి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రభుత్వం పరిగణించి స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ తాహేర్ పాషా, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, టీఎంసీ శ్వేత, హెల్త్ అసిస్టెంట్ సురేష్, బూర సతీష్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, జవాన్లు మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇండ్లల్లో, పెరటిలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీఓ ఎండి హసీం అన్నారు. స్వచ్ఛత-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

అర్వపల్లిలో స్వచ్ఛదనం-పచ్చదనం

అర్వపల్లి: గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు అర్వపల్లితో పాటు మండల వ్యాప్తంగా ఈనెల 9వరకు జరుగనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు. అర్వపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ డి.సందీప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య, సంఘబంధం అధ్యక్షురాలు మంజుల, వీవోఏ కృష్ణకుమారి, అంగన్‌వాడీ టీచర్లు సునంద, నవనీత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహన ర్యాలీ

చివ్వెంల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగహన కల్పిస్తూ మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో అధికారులు ర్యాలీ నిర్వహించారు. ప్రజలుపరిశుభ్రతోపాటు, పచ్చదనం కోసం మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.జగదీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ సీహెచ్, సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

తుంగతుర్తి: పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రత్యేక అధికారి జగ్గనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషుకుమార్, ఎంఈఓ బోయిని లింగయ్య, ఏపీఓ కృష్ణ, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండగాని రాములు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

నాగారం : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని డిప్యూటీ తహసీల్దార్ షాహిన్ బేగం అన్నారు. సోమవారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్, ఆయా గ్రామాల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మద్దిరాల : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దారు అమిన్ సింగ్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆదేశానుసారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో స్పెషలాఫీసర్లు గ్రామసభలను ఏర్పాటు చేసి ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో వికాస్ పాటిల్, ఎంపీడీవో సత్యనారాయణ, అధికారులు అఖిల్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత

నూతనకల్: గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తుంచుకొని పనులు చేయాలని ఎంపీడీఓ సునిత అన్నారు. సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధ్యతగా పూర్తి చేయాలి

పెన్‌పహాడ్: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు బాధ్యతగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రాములు, ఎంపీడీఓ వెంకటేశ్వరావులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ అంజయ్య, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గపాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో పచ్చదనం, పారిశుధ్య నిర్వహణకు గప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు కోరారు. సోమవారం తిరుమలగిరిలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు హన్మంతు, బత్తుల శ్రీను, సంకెపల్లి జ్యోతి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

తుంగతుర్తి: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణాధికారి తాడూరి వెంకన్న సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ,మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్లు కాచి వడబోసి తాగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సంధ్యారాణి, ఉమారాణి. హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, యాదగిరి,చారి, భారతి శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



సుందరయ్య నగర్‌లో సర్వే చేస్తున్న నాయకులు

సూర్యాపేట : కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కోరారు. సోమవారం పట్టణంలోని సుందరయ్య నగర్‌లో ఐద్వా కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు మాత్రమే అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఇతర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు సృజన, మహిళలు అరుణ, విజయ, రమణ, సునీత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కిట్ల పంపిణేదీ ?

- నాలుగేళ్లుగా పాఠశాలలకు నిలిచిపోయిన సరఫరా
- ఇబ్బందులు పడుతున్న బాలికలు



అర్వపల్లి: బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు చేపడుతుంది. అందులో భాగంగా 2018-19 విద్యాసంవత్సరంలో ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థినులకు ప్రత్యేకంగా ఆరోగ్య కిట్లు (హెల్త్ అండ్ హైజిన్) పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అయితే ఏడాదికి రెండుసార్లు ఈ కిట్ల పంపిణీ జరిగేది. 2020 మార్చిలో కరోనా కారణంగా పాఠశాలలు మూతబడ్డాయి. అప్పటి నుంచి నాలుగేళ్లుగా ఈ కిట్ల పంపిణీ నిలిచిపోయింది. దీంతో బాలికలు ఇబ్బందుల పాలవుతున్నారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో 400మంది బాలికలు

జాజిరెడ్డిగూడెం మండలంలో 6 ఉన్నత, 2 యూపీఎస్‌లు ఉన్నాయి. వీటిలో 400మంది వరకు 7వ తరగతి నుంచి 10తరగతి వరకు బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా పేద పిల్లలు చదువుకుంటారు. వీరికి ఆరోగ్య కిట్లను కొనుగోలు చేసే స్థోమత ఉండదు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై జాగ్రత్తలను తెలియజేస్తూ భవిష్యత్తులో బాలికలు వ్యాధుల బారిన పడకుండా ఈ కిట్లను ఇచ్చేవారు. ఆడుతూ పాడుతూ బడికి వెళ్లాల్సిన బాలికలు ఆరోగ్య సమస్యలతో బడికి దూరమవుతున్నారు. దీంతో పేదబాలికల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఈ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇందులో 13రకాల వస్తువులు ఉండేవి. ఈ కిట్టు ఒక్కోటి రూ.800వరకు ధర అయ్యేది. ప్రభుత్వం ఈ కిట్లను ఉచితంగా అందిస్తుంది. కానీ కోవిడ్ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు కిట్ల పంపిణీ నిలిచిపోవడంతో బాలికలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. కాగా స్థానిక కేజీబీవీలో 200 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి నెలకు కేవలం రూ.100 చొప్పున హెల్త్ కిట్ల కొనుగోలుకు విద్యాశాఖ నగదు చెల్లిస్తుంది. అయితే రూ.100తో ఏ వస్తువులు రావని హెల్త్ కిట్లను తమకు పునరుద్ధరించాలని కేజీబీవీల బాలికలు కోరుతున్నారు. కాగా హైజిన్ కిట్ల పంపిణీని తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వ పాఠశాలల బాలికలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

కిట్లు ఇవ్వడం లేదు



నాలుగేళ్ల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో హెల్త్ కిట్లు ఇవ్వడం లేదు. కరోనాకు ముందు కిట్లు ఇచ్చారట. ఇందులో సబ్బుతోపాటు వివిధ రకాల వస్తువులు ఉండేవి. కాని ఈ కిట్లు రాక ఇబ్బందులు పడుతున్నాం.

– ఇరుగు చందన , 9వ తరగతి

కిట్లు ఇవ్వాలి



ఇప్పటి నుంచైనా కిట్లను ఇవ్వాలి. బయట కొందామంటే అంత ధర పెట్టి కొనలేకపోతున్నాం. కరోనా తర్వాత వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని చెబుతున్నారు.. కాని కిట్లు ఇవ్వడంలేదు. హెల్త్ కిట్లు ఇస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు.

– బోయపల్లి చందన, 8వ తరగతి

కిట్లు రాగానే పంపిణీ చేస్తాం



ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోగ్య కిట్ల పంపిణీ నిలిచిపోయిన విషయాన్ని పై అధికారులకు విన్నవించాం. కొన్నేళ్ల నుంచి ఈ కిట్ల పంపిణీ నిలిచిపోయింది. ఈ కిట్ల పంపిణీని పునఃప్రారంభిస్తే బాలికల విద్యకు తోడ్పడుతుంది. కిట్లు రాగానే పంపిణీ చేస్తాం. – బి.బాలునాయక్, ఎంఈఓ